క్లుప్తంగా

గ్రంథాలయాలు పుస్తక దేవాలయాలు

దేవరకొండ : గ్రంథాలయాలు పుస్తక దేవాలయాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు.గురువారం కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనతో పాటు 'గ్రంథాలయాలు–ప్రయోజనాలు' అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శారదాదేవి, అధ్యాపకులు కోటయ్య, బాల, లింగమయ్య, లింగారెడ్డి, మకట్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

8 లీటర్ల సారా పట్టివేత

కొండమల్లేపల్లి : డమల్లేపల్లి మండల పరధలోని ఆంగోతుతండా గ్రామపంచాయతీకి చెందిన ఆంగోతు గోపాల్ కొండమల్లేపల్లికి తరలిస్తున్న ఎనిమిది లీటర్ల నాటు సారాని కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండు వద్ద పోలీసులు పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

గాయపర్చిన వ్యక్తికి జరిమానా

నిడమనూరు : ఒక వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తికి రూ.వేయి జరిమానా లేదా నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ గురువారం నిడమనూరు కోర్టు జడ్జి టి. స్వప్న తీర్పు చెప్పారు. పెద్దవూర మండలం గర్నెకుంట తండాకు చెందిన మెండె రామలింగయ్య అదే గ్రామానికి చెందిన మెండె లచ్చమ్మ వ్యవసాయ భూమిలో చెత్త వేశాడు. అలా ఎందుకు వేశావని అడుగగా, అక్కడే ఉన్న కర్రతీసుకుని లచ్చమ్మ కుమారుని చేతిపై కొట్టి గాయపర్చాడు. లచ్చమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు. గురువారం తుది విచారణలో నేరం నిరూపణ కావడంతో మెండె రామలింగయ్యకు రూ.వేయి జరిమానా చెల్లించాలని లేని పక్షంలో నెల రోజుల జైలు అనుభవించాలని జడ్జి తీర్పు ఇచ్చినట్లు కోర్టు లైజన్ ఆఫీసర్ అలీ అహ్మద్ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గురుకుల, కళాశాలలో పీజీటీ ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధించేందుకు పార్ట్ టైమ్ ఉద్యోగానికి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.ఇంద్రావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దేవవత్‌పల్లిలో కొనసాగుతున్న కొండమల్లేపల్లి టీడీడబ్ల్యూయూఆర్‌జేసీ బాలికల పాఠశాలలో ఈనెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు డిగ్రీలో 55 శాతం మార్కులతో పాటు బీఈడీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వడంతో పాటు టెట్ క్వాలిఫై అయి ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్. 833392577కు సంప్రదించాలని తెలిపారు.

18న సకల జనుల విజయ సంకల్ప సభ

నల్లగొండ టూటౌన్ : ఈ నెల 18న నల్లగొండ పట్టణంలో నిర్వహించే సకల జనుల విజయ సంకల్ప బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి నల్లగొండలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు సకల జనుల విజయ సంకల్ప సభగా నామకరణం చేశామన్నారు.

బీజేపీ నాయకులు నిరసన

నాగార్జునసాగర్ : బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడిని ఖండిస్తూ పట్టణంలోని హిల్ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. జెండాలతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగరాజు గణేష్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

కొండమల్లేపల్లి : బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని గురువారం రాత్రి ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పస్నూరి యుగేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బరిలో ఉన్న రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, నాయకులు మేకల శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన నారపాక పార్వతమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి.. పార్వతమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అందించిన రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట మలిగిరెడ్డి గోపాల్‌రెడ్డి, జీడి ముత్తయ్య, నర్సింహ, కృష్ణయ్య, నగేష్, గణేష్, సురేష్, లింగయ్య, జిల్లా శంకర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు

వేములపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నపరెడ్డిగూడెం, వేములపల్లి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఏ మాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు కరెంట్ కష్టాలు తప్పవన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలం నుంచి మిర్యాలగూడ నియోజకవర్గం గతంలో కంటే ఎన్నో రెట్లు అభివృద్ధి చెందిందన్నారు. గ్రామాల్లో ప్రతి వీధిలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, వైకుంఠధామాలు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకుడు యాదగిరిరెడ్డి, జెడ్పీటీసీ మంగమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, సర్పంచ్‌లు మల్లయ్య యాదవ్, ధనమ్మ, దేశిరెడ్డి లక్ష్మీ, అనిరెడ్డి నాగలక్ష్మీ, మజ్జిగపు పద్మ, నాయకులు నాగవెళ్లి శంకర్, కృపాకర్‌రావు, గౌరు శ్రీనివాస్, జాన్సన్, జావిద్, జడ మట్టయ్య, గిరిబాబు పాల్గొన్నారు.



వేములపల్లి : బీఆర్ుస్ అభ్యర్థి భాస్కర్‌రావు ప్రచారానికి హాజరైన ప్రజలు

సతీమణి ప్రచారం

మిర్యాలగూడ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన సతీమణి నల్లమోతు జయ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం పట్టణంలోని గాయత్రినగర్‌లో మున్సిపల్ కౌన్సిలర్ కుర్ర చైతన్యతో కలిసి ఎమ్మెల్యే సతీమణి జయ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావును ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లీశ్వరిగోపినాథ్, సరిత, రూప, జ్యోత్స్న పాల్గొన్నారు.

తనయుడి విస్తృత ప్రచారం

మిర్యాలగూడ : తండ్రి భాస్కర్‌రావు గెలుపు కోసం తనయుడు నల్లమోతు సిద్ధార్థ పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని సంతోష్‌నగర్‌లో బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ పగిడిమర్రి నాగేంద్రచారిలతో కలిసి ప్రచారం చేపట్టారు. పట్టణంలోని ఓటర్లను కలిసి గత పదేండ్లలో భాస్కర్‌రావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమలను వివరించారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఆత్మీయంగా పలుకరిస్తూ సిద్ధార్థ ప్రచారాన్ని సాగించారు.



వేములపల్లి : అన్నపరెడ్డిగూడెంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు



మిర్యాలగూడ : సంతోష్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ : ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తున్న భాస్కర్‌రావు సతీమణి జయ

మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టాలి

హాలియా : మహిళలపై జరిగే లైంగిక వేదింపులను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎంపీడీఓ, తహసీల్దార్, మున్సిపల్, ఎంఈఓ, మండల సమాఖ్య కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నిరోధక చట్టం –2023పై నిర్వహించి అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్, పరిశ్రమలు, వివిధ కంపెనీలో పని చేసే మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆయా యజమానులపై ఉందన్నారు. పది మంది కంటే ఎక్కువ మంది పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు రక్షణతో పాటు ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేసి మంచి వాతావరణాన్ని కల్పించాలని యజమానులకు సూచించారు. అనంతరం కిశోర బాలబాలికలకు చట్టాలపై, హెల్ప్ లైన్ నంబర్లు 181, 100, 1098లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమాదేవి, డీహెచ్ఈడబ్ల్యూ సునీత, సఖి నాగమణి పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



నేరేడుగొమ్ములో జీపీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి లాలునాయక్



దేవరకొండ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న లాలునాయక్

దేవరకొండ : బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని దేవరకొండ ఆ పార్టీ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ అన్నారు. గురువారం నేరెడుగొమ్ము మండలంలోని పేర్వాల, ధర్మరేఖ్యతండా, కొత్తపల్లి, పెద్దమునిగల్, బచ్చాపురం, కాచరాజుపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రంలోని కేంద్ర నిధులతోనే చేపడతున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి, రాజు, కంచర్ల కిరణ్‌కుమార్, పగిళ్ల సాగర్, భూతం వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో బస్సులు నడపాలి



ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, డీఎం బొల్లెద్దు పాల్

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ డ్రైవర్లు బస్సును నడిపే సమయంలో ఏకాగ్రత అవసరమని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా వీధి నిర్వహణలో భాగంగా తన ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లుగా ఎంపికైన వారికి ప్రశంస పత్రాలను అందజేసి మాట్లాడారు. డిపోలో పని చేస్తున్న మౌలానా 31 ఏళ్లు, జి. వెంకన్న 27 ఏళ్లు, చాంప్లా 27 ఏళ్లుగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా బస్సులను నడిపించి ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ మాట్లాడుతూ డిపోకు చెందిన డ్రైవర్లు ప్రమాద రహిత డ్రైవర్లుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అదే విధంగా అక్టోబర్ మాసంలో అధిక ఆదాయం తీసుకువచ్చి ఉత్తమ 'జాతీ రత్నాలు'గా కండక్టర్లు ఎం. హైమా, బివై కోటయ్య, కె. శ్రీనివాస్‌లు అధిక ఆదాయంతో పాటు కెఎంపీఎల్ సాధించిన టీమ్స్ డ్రైవర్లకు సైతం ప్రశాసం పత్రాలతో పాటు 'మాస రథ చక్రాలు' పురస్కారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

దేవరకొండ : ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు అధికారులు గుర్తులను కేటాయించారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభ్యర్థులు కేతావత్ లాలునాయక్ (బీజేపీ) కమలం, కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్(హస్తం), బీఎస్పీ అభ్యర్థి మూడావత్ వెంకటేష్(ఏనుగు), బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ (కారు), నమోదు కాబడిన రాజకీయ పార్టీల అభ్యర్థులు విద్యార్థుల రాజకీయపార్టీ అభ్యర్థి కేతావత్ బాబురాం (బ్యాట్), సోషలిస్టు పార్టీ అభ్యర్థి కొర్ర లక్పతి(తోపుడు బండి), తెలంగాణ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి కేతావత్ రమేశ్‌బాబు(మైక్), ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి గుగులోతు రవినాయక్ (బ్యాటరీ టార్చ్), స్వతంత్ర అభ్యర్థులైన ఇస్లావత్ కిషన్ (ఎయిర్ కండీషనర్), కేలావత్ వశ్య (ఉంగరం), ముడావత్ సీతారాం(బేబి వాకర్), రమావత్ గోపాలకృష్ణ (బాక్సు), శ్రీను వర్థ్య (కత్తెర), గుర్తులను కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు.

నాగార్జున సాగర్‌లో..

నిడమనూరు : నాగార్జునసాగర్ అసెంబ్లీ బరిలో ఉన్న 15మంది అభ్యర్థులకు ఎన్నికల అధికారి శ్రీనివాస్ గుర్తులను కేటాయించారు. కంకణాల నివేదిత (బీజేపీ–కమలం), కుందూరు జైవీర్ (కాంగ్రెస్–హస్తం), నోముల భగత్ (బీఆర్ఎస్–కారు), లోకబోయిన వెంకటరమణ (బీఎస్పీ–ఏనుగు), అనిత మసున (అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ–చపాతీ రోలర్), అన్నపూర్ణ నకిరేకంటి (యుగ తులసి పార్టీ–రోడ్ రోలర్), కాశయ్య పోతుగంటి (ఎంసీపీఐ(యూ) – కెమెరా), జక్కుల నర్సింహ్మ(సీపీఐ(ఎంఎల్)రెడ్ స్టార్ (గ్యాస్ సిలిండర్), మామిడి సైదయ్య(డీఎస్‌పీ–బ్యాటరీ టార్చ్), రుక్మిణి నాయక్(జై మహాభారత్ పార్టీ–ఫ్లూట్), స్వతంత్రులకు గవలపల్లి సుబ్రహ్మణ్యం–చక్కి), గిరిబాబు కుక్కల–బ్యాట్), చిట్టిపోలు సురేందర్ (కేక్), లాల్‌సింగ్–కుట్టు మిషన్) వనం విజయ్ కుమార్(డొల్లి)లకు గుర్తులను కేటాయించారు.

ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- నాగార్జున సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం మండలంలోని రంగుండ్ల, తూటిపేటతండా, గాత్‌తండా, నాగార్జునపేట, జమ్మనకోట, చింతలపాలెం, నాయకునితండా, తిమ్మాయిపాలెం, సఫావత్‌తండా, బీబీబీ తండా, చెన్నాయిపాలెం, గోడుమడక, జాల్‌తండా, పిల్లిగుండ్లతండా, మూలతండా, చెంచుతండా, నెల్లికల్, ఎర్రచెరువుతండాలలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

లక్ష్మారెడ్డిని గెలిపించాలి

అడవిదేవులపల్లి : మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. గురవారం మండలంలోని దూద్యతండా, వస్రాంతండా, చాంప్లాతండా, గోన్యతండా, నడిగడ్డ, నల్లమిట్టతండా, సారేగూడెం, ఉల్సాయిపాలెం, తాటిచెట్టుతండా, గాంధీనగర్, బంజారతండా, ఇందిరానగర్, బంగారిగడ్డ, జిలకరకుంటతండాలలో అభ్యర్థి లక్ష్మారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలునాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి

- మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి రంగారెడ్డి

మిర్యాలగూడ : నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తాళ్లగడ్డ, రాంనగర్, షాబునగర్, గాంధీనగర్, మేదర బజార్, విద్యనగర్, హౌసింగ్‌బోర్డు, ఈదులగూడెం ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పూలమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతంరెడ్డి, పాండు, పరుశురాములు, రాగిరెడ్డి కరీం, జహంగీర్ పాల్గొన్నారు.

ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి

మిర్యాలగూడ టౌన్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి బీజేపీ అభ్యర్థికి అవకాశం ఇస్తే తాము అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని మిర్యాలగూడ బీజేపీ అభ్యర్థి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని అవంతిపురంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అవంతిపురం, ఆలగడప, సుబ్బారెడ్డిగూడెం, రాయినిపాలెం, ముల్కలకాలువ, జాలుబావితండాల్లో ప్రచారాన్ని నిర్వహించారు.

రూ.90వేల నగదు పట్టివేత

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలో రూ.90వేల నగదు పట్టుకున్నట్లు ఎస్ వీరబాబు తెలిపారు. బుడ్డోని తండాకు చెందిన ఇస్లావత్ సురేశ్ స్థానిక బ్యాంక్ నుంచి రూ.90వేలను డ్రా చేసుకుని ద్విచక్ర వాహనంపై బస్టాండ్ వద్ద ఉన్న బేకరీ కి వెళ్తున్నాడు. ఆక్రమంలో పోలీసుల తనిఖీ చేయగా ఆ నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

నాగార్జునసాగర్ : నిబంధనలు ఉల్లంఘిస్తున్న మెడికల్ షాపు యజమానులపై చర్యలు తప్పవని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్ తెలిపారు. గురువారం గడువు ముగిసిన మందులను విక్రయిస్తున్నారనే ఫిర్యాదుపై హైలాన్‌కాలనీలోని అయ్యప్ప మెడికల్ షాపులో గురువారం తనిఖీ చేపట్టారు. గడువు ముగిసిన మందులను విక్రయించడంతో పాటు ఫ్రిజ్‌లో పెట్టవలసిన మందులను బయటనే పెట్టి విక్రయిస్తున్నారని, బిల్స్ ఇవ్వడంలేదని తెలిపారు. సంబంధిత మెడికల్ షాపుల యజమానులపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈయన వెంట అసిస్టెంట్ డైరెక్టర్ దాసు ఉన్నారు.

డబ్బుకు ఆశపడితే ఐదేళ్లు గోసపడుతాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చొల్లేటి ప్రభాకర్

నల్లగొండ టూటౌన్ : ఓటును డబ్బుకు అమ్ముకోవద్దని, రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బులకు ఆశపడితే ఐదేళ్లు గోసపడుతామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గురువారం నల్లగొండలో జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ఆధ్వర్యంలో డబ్బుకు ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానం పోస్టర్లను చొల్లేటి ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసే అభ్యర్థుల నైతికత, అర్హత, నిబద్ధత, సమర్థత చూసి ఎన్నుకోవాలని కోరారు. ఓటును నోటుకు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతామన్నారు. అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు జై భారత్ ఆధ్వర్యంలో క్యాంపెయిన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, సుధాకర్, వీరయ్య, అశోక్‌కుమార్, యాదగిరి, వెంకటేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్

దేవరకొండ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని ఇద్దంపల్లి, ఎల్లారెడ్డిబావి, పాత్లావత్‌తండా(టి), పద్మట్‌పల్లి, జిల్లేపల్లి, తూర్పుపల్లి, కొండభీమనపల్లి గ్రామాల్లో చేపట్టిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్యానాయక్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, కిషన్‌నాయక్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

- దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్

కొండమల్లేపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి.. అభివృద్ధిని ఆహ్వానించాలని దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని రమావత్‌తండా, చెన్నంనేనిపల్లి, వర్ధమానిగూడెం, పెండ్లిపాకల, గుడితండా, చింతకుంట్ల, చిన్నఅడిశర్లపల్లి, దో నియాల, చింతచెట్టుతండా, గాజినగర్‌తో పాటు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు ఎంపీపీ రేఖరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

పెద్దవూర, త్రిపురారం : ఈ నెల 30వ తేదీ జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెద్దవూర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే త్రిపురారం మండలంలోని అప్పలమ్మగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సూర్య తండాకు చెందిన 30కుటుంబాల బీఆర్ఎస్ కార్యకర్తలు నాగునాయక్ ఆధ్వర్యంలో జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

త్రిపురారం : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎన్నికల్లో ఆదరించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి అన్నారు. గురవారం మండలంలోని చెన్నాయిపాలెం, వస్రాం తండా, సత్యంపాడు తండా, అల్వాలపాడు, బోర్రాయి పాలెం, లోక్యా తండా, రూప్ల తండా, హర్జా తండా, బడాయి గడ్డ, బెజ్జికల్, మాటూర్, కుంకుడు చెట్టు తండా, మిట్యా తండా, పలుగు తండా, లచ్య తండా, కాపువారి గూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లగూడ, పెద్దబండ, కలెక్టరేట్, బీటీఎస్, ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్డు, పద్మావతికాలనీ, క్రాంతినగర్, తిరుమలనగర్, పద్మానగర్, విద్యుత్ కాలనీ, మీర్‌బాగ్ కాలనీ, వీటీకాలనీ, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్ రోడ్డు, రవీంద్రనగర్, బీట్ మార్కెట్, శివాజీనగర్, ఎన్జీ కాలనీ, క్లాక్‌టవర్, రామగిరి, కనకదుర్గ వీధి, శ్రీనివాసనగర్ కాలనీ, సావర్కర్‌నగర్, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

శెట్టిపాలెంలో మిల్లర్ల మాయాజాలం



శెట్టిపాలెంలోని వే బ్రిడ్జి నిర్వాహకులు ఇచ్చిన ధాన్యం తూకం రశీదు



మిర్యాలగూడలో వే బ్రిడ్జి వద్ద ఇచ్చిన తూకం రశీదు

- వే బ్రిడ్జిల నిర్వాహకులతో కుమ్మక్కై ధాన్యం తూకాల్లో మోసాలు
- తేమ సాకు చూపుతూ తక్కువ ధర నిర్ణయం
- నిలువు దోపిడీకి గురవుతున్న రైతులు
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ


వేములపల్లి: ఆరుగాలం కష్టపడి వరి ధాన్యం పండించిన రైతులు అమ్ముకునే సమయంలో మిల్లర్ల చేతిలో నిలువు దోపిడీకి గురై తీవ్రంగా నష్టపోతున్నారు. ఒకపక్క తేమ పేరుతో కొర్రీలు పెడుతూ తక్కువ ధర చెల్లిస్తున్నారు. మరోపక్క వే బ్రిడ్జిల వద్ద తూకంలో మోసం చేస్తూ రైతులను ముంచుతున్నారు. ఇలాంటి సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేములపల్లి మండలానికి చెందిన ఓ రైతు తాను పండించిన ధాన్యాన్ని సోమవారం ట్రాక్టర్‌లో లోడు చేసుకొని మండల పరిధిలోని శెట్టిపాలెంలోని ఓ మిల్లుకు తీసుకొచ్చాడు. అయితే సదరు మిల్లర్ సమీపంలో ఉన్న శాంతి వే బ్రిడ్జి వద్ద తూకం చేసుకొని రమ్మని సూచించారు. రైతు తన ధాన్యం తూకం వేయగా లోడు వడ్లు గ్రాస్ వెయిట్‌తో 6,870 క్వింటాళ్ల తూకం వచ్చాయి. ఆ ధాన్యంలో తేమ శాతం ఎక్కువ ఉందని మిల్లర్ క్వింటాకు రూ.2వేల ధర నిర్ణయించాడని రైతు వాపోయాడు. కాగా సదరు రైతు అదే ధాన్యం తీసుకొని మిర్యాలగూడ పట్టణంలోని మరో మిల్లుకు వెళ్లగా అక్కడి వేబ్రిడ్జిలో కాంటా వేయగా 6,920 క్వింటాళ్లు కాగా క్వింటాకు రూ.2,710 ధర నిర్ణయించగా ధాన్యాన్ని అమ్ముకొని వచ్చానని పేర్కొన్నాడు. మిల్లర్లు ఇలా మాయాజాలం చేస్తుండడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే మిల్లర్లు.. తమ పరిధిలోని వే బ్రిడ్జిల నిర్వాహకులతో కుమ్మక్కై తూకాల్లో వ్యత్యాసం చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వే బ్రిడ్రిల వద్ద తూకం, ధర చెల్లింపు విషయాల్లో మిల్లర్ల మోసాలను నిలువరించి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘాల నేతలు కోరుతున్నారు.

అలరించిన సంకీర్తనలు

రామగిరి(నల్లగొండ): అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణం రామగిరిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో రాపోలు రమణమ్మ ఆలపించిన అన్నమాచార్య సంకీర్తన గానాలు అలరించాయి. వాద్య సహకారం దూళిపాక శ్రీనివాస్, తబలా జయప్రకాష్, రిథమ్ భిక్షం, వ్యాఖ్యానం శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి సభ్యులు పురుషోత్తమాచార్యులు, వెంకటేశ్వర్లు, ఎం.ఎల్. నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

హాలియా : మండలంలోని శ్రీనాథపురం గ్రామానికి చెందిన మద్దెల శ్రీను ప్రమాదవశాత్తు బైక్‌పై జారిపడటంతో కాలు, నడుము విరిగి పంచానికే పరిమితమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి గురువారం శ్రీనాథపురం గ్రామానికి వెళ్లి బాధితుడు మద్దెల శ్రీనును పరామర్శించారు. శ్రీను ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాండురంగారెడ్డి బాధితుడు శ్రీను ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చీమల కోటయ్య, కాలం రామచంద్రారెడ్డి, కాలం చంద్రారెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాదగిరిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మట్టారెడ్డి, నరేందర్‌రెడ్డి, మొయిన్ పాషా, శివానందరెడ్డి, యాదయ్య, బ్రహ్మచారి, శ్రీనాథపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి